# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **అమెరికా బేతాళుడి కథలు** *(రెండవ ముద్రణ)* | సత్యం మందపాటి | ... | రు. 30-00 | రు. 25-00 |
| 2. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 3. | **తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి!** | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **చెట్టు క్రింద చినుకులు** | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 5. | **గవర్నమెంటాలిటీ కథలు** | సత్యం మందపాటి | ... | రు. 40-00 | రు. 30-00 |
| 6. | **మేడ్ ఇన్ అమెరికా** | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 7. | **కథామహల్ - (1999)** | 37 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 8. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 10. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 11. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 12. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 13. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 14. | **డా॥ చిత్తర్వు మధు కథలు** | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 15. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 16. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 17. | **ఎన్నారై కథలు** | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **చీకటిలో చందమామ** *(నవల)* | సత్యం మందపాటి | ... | రు. 45-00 | రు. 35-00 |
| 19. | **జనారణ్యం** *(జనాభా సమస్య మీద సాధికార కథా వ్యాసావళి)* | ఎలక్ట్రాన్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 20. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 22. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **శ్రీ తిరుపతి వేంకటేశ్వర వచనములు - శ్రీకృష్ణహేల** | పాలెపు బుచ్చిరాజు | ... | రు. 45-00 | రు. 35-00 |
| 24. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 26. | **ఆత్మధృతి** | ఆదూరి వెంకట సీతారామమూర్తి | ... | రు. 80-00 | రు. 70-00 |
| 27. | **వెలుగు వాకిట్లోకి....** | శ్రీరాజ్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 28. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 29. | **మధుమేహంపై విజయపథం** | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 30. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 31. | **నివేదన** *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | ... | రు. 30-00 | రు. 25-00 |
| 32. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 33. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 34. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 35. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 36. | **అమెరికా తెలుగు కథానిక** | 29 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **వెన్నెల కురిసిన రాత్రి** | అక్కినపల్లి సుబ్బారావు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 38. | **కథ కంచికి....** | ఎం.ఎస్. ప్రకాశరావు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 39. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 40. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 41. | **అర్థానుస్వారం** | ఎన్. తారక రామారావు | ... | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిస్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్-500044

## విదేశీ చందాదారులకు విన్నపం

విదేశాల్లో ఉన్న 'రచన' చందాదారులు తమ e-mail ID ని తెలియజేయవలసిందిగా పేరుపేరునా కోరుతున్నాము. చందా కాలపరిమితి పూర్తయిన వివరం తెలియజేయడానికి గానీ, పంపిన చెక్కులు అందినట్లు తెలియజెప్పడానికి కానీ వీలుగా ఈ విన్నపం!

RACHANA e-mail : **talpasai@rachana.net; rachanapatrika@hotmail.com; rachanapatrika@yahoo.com**

## రైల్వే బుక్‌స్టాల్స్‌లో 'రచన' కొనే పాఠకులకు ప్రత్యేక విన్నపం

ఇటీవల రైల్వే బడ్జెట్ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖమంత్రిగారు రైల్వేస్టేషన్స్‌లో ఉన్న బుక్‌స్టాల్స్‌ను స్థానిక సంస్థలకో, స్థానిక నిరుద్యోగులకో అప్పజెప్తామన్నట్లు వార్తలు వచ్చేయి. ఇదే జరిగినప్పుడు ఇప్పటిలా రైల్వేస్టాల్స్‌లో 'రచన' కాపీలు లభ్యమవడం అనుమానమే! ఆ కారణంగా రైల్వే బుక్‌స్టాల్స్‌లో 'రచన' కొనుక్కునే పాఠకులు చందాదారులుగా చేరడం అనివార్యం అని గమనించవలసిందిగా కోరుతున్నాము.

## మనియార్డరు ద్వారా చందా పొడిగించే చందాదారులకు విన్నపం

ఇటీవల చాలా సందర్భాలలో ఎం.ఓ. ఫారమ్ మీద మాకు పోస్ట్‌మాన్ అందించే భాగంలో పంపినవారి చిరునామా లేకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతోంది. మళ్ళీ ఆ ఎం.ఓ. పంపిన వారు ఉత్తరం రాస్తే గానీ అది ఎవరు పంపారో అర్థం కాని పరిస్థితి ఎదురవుతోంది. ఆ కారణంగా ఎం.ఓ. పంపేవారు తప్పనిసరిగా "Space for communication" అని ఉన్న భాగంలో తమ పూర్తి చిరునామా వ్రాయవలసిందిగా కోరుతున్నాము.

## రచన శాశ్వత నిధి

**ఈ** ప్రణాళికను సూచన ప్రాయంగా ప్రకటించగానే మంచి స్పందనే లభించింది. '**ఇది అనివార్యం - అత్యవసరం**' అన్న భావన రచనాభిమానులు వెలిబుచ్చారు.

దాదాపు అందరూ వెలిబుచ్చిన అభిప్రాయం - 'మీరు అన్న వంద రూపాయలు చాలా తక్కువ మొత్తం. ఎప్పటికి శాశ్వత నిధి లక్ష్యాన్ని సాధించగలరు?' - అని. ఈ ప్రణాళికను ప్రకటించే సమయంలో మా మదిలో మెదిలిన ముఖ్యాంశం ఒకటే - రచనాభిమానులందరూ వారందించే '**సాయం**' ఎంతయినా పత్రికా నిర్వహణలో ఎంత ఎక్కువ మందిని పరోక్ష భాగస్వాములను చేయగలమన్నది! ఆ కారణంగా అందిన సూచనలను, సలహాలను దృష్టిలో ఉంచుకుని స్థూలంగా ఈక్రింది అంశాలను ప్రకటిస్తున్నాం:

- 'శాశ్వత నిధి'కి విరాళం అందించడానికి కనిష్ట పరిమితి రు. 200/- కాగా గరిష్ట పరిమితి అంటూ ఉండదు.
- తమ స్తోమతును, వీలును బట్టి ఎన్ని దఫాలుగానైనా 'శాశ్వత నిధి'కి విరాళం అందజేస్తూ ఉండవచ్చును.
- 'శాశ్వత నిధి'కి విరాళాలు పంపేటప్పుడు ఆ విషయం స్పష్టంగా తెలియజేయాలి.
- 'శాశ్వత నిధి' ప్రణాళిక క్రింద అందిన మొత్తాలను ఫిక్స్‌డ్ డిపాజిట్ క్రింద ఉంచడం జరుగుతుంది. కేవలం దాని మీద వడ్డీ రూపంలో లభించే మొత్తాన్ని మాత్రమే పత్రిక నిర్వహణా లోటును భర్తీచేయడానికి ఉపయోగించడం జరుగుతుంది.
- పత్రికను నెల నెలా గతి తప్పకుండా ప్రచురించడానికి తగినంత 'శాశ్వత నిధి' ఏర్పడింది అన్న నమ్మకం కలిగాక ఈ ప్రణాళికను రద్దుచేయడం జరుగుతుంది.
- Cheques/DD's are to be drawn in favour of '**RACHANA**' payable at 'HYDERABAD'.

'రచన' పత్రిక నిర్వహణలో పరోక్ష భాగస్వామ్యం స్వీకరించమని రచనాభిమానులను స్వాగతిస్తున్నాం!

- సంపాదకుడు

సంపుటి : 5
సంచిక : 5
ఆగష్టు : 2005

రచన ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : గీతగోవిందం చిత్రకారుడు : కరుణాకర్

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net www.rachana.net

సంపాదకీయం..... 5

## కథలు

కథాప్రహేళిక :: నాయనమ్మ మురుగులు - వి.యస్. రమాదేవి ... 12
ధార - వి. రామలక్ష్మి ... 15
ఆకాశంలో మల్లెపూలు - జలంధర ... 18
పునర్జన్మ - భానుమతి ... 24
జాసూసీ³ - సుగుణ ... 26
మేషప్రణయోపాఖ్యానం - ముదిగొండ శివకాముదీదేవి ... 32
పిచ్చి ప్రేమికులు - జొన్నలగడ్డ మార్కండేయులు ... 40
రచనలె చాలును రామా - జి.సి.జీవి ... 46
కథాపీఠం :: నేతిగిన్నె - నిశాపతి ... 52
అర్ధభాగం - యెన్నం ఉపేందర్ ... 56
అనగనగా ఒక మంచి కథ: అర్ధానుస్వారం - ఎన్. తారక రామారావు ... 68
మార్పు - తాడికొండ కె. శివకుమార శర్మ ... 84
కొండనాలిక్కి మాటొత్తదేటి - శింగిశెట్టి సంజీవరావు ... 90
రాజధర్మం - శిరంశెట్టి కాంతారావు ... 93

## సీరియల్ రచనలు

ముత్యాల పందిరి - డా॥ పోరంకి దక్షిణామూర్తి... 60

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు, అమెరికా కీలుబొమ్మ పదాలు -డా॥ వేద

## ప్రత్యేక రచన

పునః పునః పఠనీయం - గీతగోవిందం - జి. రామకృష్ణశాస్త్రి ... 49

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ: సత్యం మందపాటి
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 11
సాహితీవైద్యం - వసుంధర ... 76
అమృతవర్షిణి - కె.వి. రమణ ... 83
రచనా సమీక్ష ... 98



**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
శాండిల్య మార్కెటింగ్
5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్-500001
ఫోన్:24614641, 24602491
***సంపాదకుడు***
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

ఎవరికైనా కోరికలుండడం సహజం. అవి నెరవేరాలనుకోవడం మానవ నైజం. అయితే సముద్రానికి ఎల్లలు ఉన్నట్లే కోరికలకూ హద్దులు ఉండాలి. హద్దుల్లేని ఆకాశమంత కోరికలుంటే...?!?!?!

ఒక చిత్రం సైజు 3'×2' అనుకుందాం. అందులో హైద్రాబాద్‌లో పరిఢవిల్లే హిందూ, ముస్లిం సంస్కృతి 'సవివరంగా' ప్రతిబింబించాలి. అలనాటి గోల్కొండ కోట, చార్మినార్, జానపదులు మోసే పల్లకిలో భాగమతి, గురవయ్య, గుర్రాలు, బుట్టబొమ్మలు, ఊరేగింపులు, కూచిపూడి చిత్రాలు, లెక్కకు మించినంత మంది పిల్లలు, కాకతీయ ద్వారం లాంటి ఆర్చిలు ఓ నాలుగు – ముస్లిం సంస్కృతికి ప్రతీకగా కిటికీ – ఆ కిటికీలోంచి పై దృశ్యం కనపడాలి – ఇవేకాక మరో రెండు పేజీల ప్రశంసా వాక్యాలు ఉండాలి. రంగులు రిచ్‌గా కొట్టొచ్చినట్లుండాలి. కానీ గాడీగా ఉండకూడదు. అయినా బోల్డు కలర్‌ఫుల్‌గా, కంటికి నదరుగా ఉండాలి. ఇన్నిటిని ఓ చిత్రంలో ఇమడ్చడం ఒక చిత్రకారుడికి సాధ్యమా? చిత్రకారుడి స్వేచ్ఛకు ఇన్ని సంకెళ్ళువేసి మాకు నచ్చే 'ప్రొడక్టు' ఇమ్మనడం ఎంతవరకు సబబు? స్పీల్‌బర్గ్ కూడా ఒక ఫ్రేమ్‌లో ఎన్ని దృశ్యాలు, వివరాలు ఇమడ్చగలడు?

చిన్నపిల్లల ఎదురుగా చాలా రకాల తినుబండారాలుంచితే, అన్నీ కావాలని ఎగబడి మారాం చేస్తారు – అన్నీ తిని హరాయించుకోలేనని తెలియని వయస్సు కాబట్టి. అయితే, పెద్దదిగిన వారు ఇలా ఆబగా అన్నీ ఒక్కసారి కావాలనుకోవడం ఎంతవరకు సమంజసం? సాధ్యాసాధ్యాలు గుర్తెరగని వారని అనుకుని సరిపెట్టుకోవాల్సిందే!

తెలుగు సాహిత్య ప్రపంచం అనంతాకాశం లాంటిది కాకపోయినా, అగాధ సముద్రం అంతటిది. అందుదాగిన అపార సాహిత్య సంపదను ఉద్ధరించడం ఏ ఒక్కరి వల్లా కాదు. అలా అనుకుని బొర్రలు విరుచుకు తిరిగే వారికి లోటు లేదు. జీవితంలో ఒక్క కథ రాయకపోయినా కథాసాహిత్యాన్ని ఉద్ధరిస్తున్నామని విర్రవీగే వారూ ఉన్నారు. అది చేయండి, ఇది చేయండి అని చెప్పేవారూ కొల్లలు. తమ చేతికి నోట్ల తడి అంటకుండా చేసేవారు మాత్రం ఉంటారు. వారే ఉద్ధర్తకులు.

'కథానిలయం' తెలుగు కథకు కంచిలా రూపొందింది. అది చేస్తున్నారుగా – కవిత్వానికీ, వ్యాసానికీ, పురాణ సాహిత్యానికీ, పద్యసాహిత్యానికీ కూడా చేయరాదా అంటుంటారు కొందరు. ఒక ప్రక్రియ కోసం ఒకరు తలమునకలవుతున్నారు. మిగతా వాటి కోసం మరికొందరు పూనుకోవచ్చుగదా! అహఁ! చేసేవాళ్ళే చెయ్యాలిట మరి!

'రచన' తెలుగు సాహిత్యంలో ఒక ప్రక్రియ – కథ – కు ప్రాధాన్యతనిస్తూనే, మరికొన్నింటికి కూడా సముచిత స్థానాన్ని ఇస్తోంది. ఈ ఒక్క చిన్న అంశాన్నే సమర్థవంతంగా నిర్వహించడం తలకు మించిన భారం అవుతోంది. మాకు ఆకాశమంతటి కోరికలు లేవు. చిన్ని కిటికీలోంచి కనపడే మబ్బుతునకను ఆహ్లాదకరంగా, ఆనందంగా చూసి ఆనందించి, అనుభవించడంలోనే తృప్తి ఉంది.

**153**



**జూ**లై నెల 'రచన'లో మీ కథ 'వింటిని విడిచిన బాణం' చదివాను. మీరు కథల్తో బాటూ అందిస్తున్న కథానేపథ్యం బావుంటోంది. ఓ కథలో కథనం, శిల్పం, కథావస్తువే కాక అనుకోని మలుపులు తిప్పటం మీ కథల్లో ప్రత్యేకత కన్పించింది. మీ కథ చదివాక 'ఈనాడు ఆదివారం మేగజైన్'లో ఓ జోకు చదివాను - మీ కథ ఎంత

**పట్టేశాం!**

**పా**కిస్థాన్, భారత్, అమెరికా పోలీసుల్లో ఎవరు గొప్ప అనేది తేల్చుకోవడానికి ఒక పోటీ జరిగింది. ఇందులో భాగంగా మూడు కుందేళ్లను తలో అడవిలోనూ వదిలిపెట్టి పట్టుకోమన్నారు.

నెలల తరబడి పరిశోధనలు సాగాక తమ అడవిలో కుందేలు లేదని పాకిస్థాన్ పోలీసులు తేల్చారు.

కుందేలు దొరక్క అడవినే తగలబెట్టేశారు అమెరికా పోలీసులు.

భారత పోలీసులు మాత్రం అడవిలోకి వెళ్లిన రెండు గంటల్లోనే బయటకు వచ్చేశారు. వాళ్ల చేతుల్లో బాగా లాఠీ దెబ్బలు తిన్న ఒక ఎలుగుబంటి ఉంది. 'కొట్టొద్దు... నేను కుందేలునే... నేను కుందేలునే...' అంటోందది.

Patheticగా ఉందో ఈ జోకు అంతలా నవ్వించినా ఆ నవ్వు వెనుక నున్న Agony నన్ను రోజంతా వెంటాడుతూనే ఉంది. జోకుని మీకందుకే పంపిస్తున్నాను.

'మేడిపండ్లు' కథ కథావస్తువులో నూతనత్వం లేకున్నా కథనం బావుంది. 'మా ఇంటి రామాయణం' కూడా మంచి కథ.

'రచన' ప్రతి సంచికలోనూ కథలు చదివాక ఆలోచనాత్మకంగా ఉండే వాటిని గురించి విశ్లేషించి రాయాలన్పిస్తుంది. ఓపికా, తీరికా... తీరక అలా మనసులోనే విశ్లేషించుకుని, సమీక్షించుకుంటుంటాను. పత్రికను అన్ని రకాలుగానూ తీర్చిదిద్దుతున్న మీకు అభినందనలు.

**- సుధారమ** (ముంబయి)

సినీతారల ముఖచిత్రాలతో వేసారిన పాఠకులకు 'రచన' ముఖచిత్రాలు కళాత్మకంగా అలరిస్తున్నాయి. స్వర్గీయ కిడాంబి రఘునాథ్‌గారి స్మారకంగా ప్రచురించిన కథాపీఠికలో "అనైతికం" గొప్పగా ఉంది. అలభ్యంగా ఉన్న కొమ్మూరి నవల "హౌస్ సర్జన్" ధారావాహికంగా ప్రచురించటం పత్రికకు వన్నె చేకూరుస్తున్నది. సాహిత్యాభిమాని రఘునాథ్ పురస్కారం ఈసారి 'రచన'కు ప్రకటిస్తున్నట్లు 'వంశీ' వారి ఆహ్వానంలో చూసి ఎనలేని ఆనందం కలిగింది.

ఎంతో విలువైన సాహిత్యాన్ని నెలనెలా పాఠకులకందిస్తున్న అభిమాన పత్రిక 'రచన', ఇలాంటి మరెన్నో పురస్కారాలు అందుకోవాలని అభినందనపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాను.

**- తెన్నేటి అహల్యాదేవి** (హన్మకొండ)

జూన్ 2005 సంచిక పోస్ట్ ద్వారా 25న అందింది. 10వ తారీఖు వరకు వేచి చూసి 19న విశాఖ రైల్వేస్టేషన్‌లో రచన కనపడగానే తప్పిపోయిన పిల్లాడు కనిపించినంతటి ఉత్సాహంతో కొనడం, చదవడం జరిగింది.

సంచిక నాకు చేరడానికి కలిగిన జాప్యానికి కారణంబెవరో? పొడిగింపు చందా సొమ్ము మార్చిలోనే పంపించేశా. అయినా కవరు మీద ఇంకా పాత నంబరు 148 అనే ఉంది. దయచేసి నా చందా సరిచూసి, నంబరు సరిచేసి పత్రి కను నాకు సకాలంలో అందే ఏర్పాటు చేయ గలరు. వారం దాకా ఓర్చుకోగలుస్తున్నాను. ఆ తర్వాత నా తరం కాదు. రెండు సంచికలు చేతిలో ఉండడం వల్ల రెండేసి చొప్పున పోటీ జవాబులు రెండు పేర్లతో ఒకే కవరులో పంపుతున్నా - స్వీకరిస్తారని ఆశిస్తున్నా. పజిలింగ్ పజిల్ చిత్తుప్రతి ఒకటి అచ్చేస్తే బావుంటుంది. గళ్ళు గీసుకోవడానికి ఇబ్బందిగా ఉంది. నిన్ననే ఒక రచయిత్రిని కలిశా. ఆమెను అడిగా. మీరు 'రచన' చదువుతు న్నారా? మీ రచనల వారికి పంపుతున్నారా అని. అమ్మో 'రచన'కా! వారు రెమ్యునరేషన్ ఇవ్వరు. ఈ మధ్యనే ఒక పాఠకుడికి చీవాట్లు పెట్టారు కూడా అన్నారు. నేనన్నాను 'రచన'లో మన రచన రావడమే పెద్ద రెమ్యునరేషన్ అని. రెమ్యునరేషన్ కోరే రచయిత(త్రు) ల(కి)ని కొంచెం బుజ్జగించండి.

**- తాతిరాజు జగన్** (బరంపురం)

*('రచన' ప్రతీ నెలా 1,2 తేదీలలో పోస్టవుతుంది - చందాదారులందరికీ. కవరు మీద నెంబర్లు గత మూడు నెలలుగా సవరించడం కుదరలేదు. వచ్చే నెల ఆ పని చేయగల మనుకుంటున్నాము. పత్రిక సకాలంలో పోస్ట్ చేయబడుతున్నా, జార్ఖండ్, వెస్ట్ బెంగాల్ చందాదారులకు ఆలస్యంగా చేరుతోందిట. ఇప్పుడు ఒరిస్సా కూడా వాటి సరసన చేరిందన్నమాట. పజిలింగ్ పజిల్ చిత్తు ప్రతి వేయడం కుదరని పని - పేపర్ ఖరీదు మీకు తెలియంది కాదు. ఎవరైనా చిన్న పిల్లల్ని మాత్రమే బుజ్జగించడానికి ఇష్టపడ్తారు.*

*- సం॥)*



**తె**లుగులో తడబాటు
అమ్మతో ఎడబాటు
అమెరికన్ గ్రహపాటు
ఓ కీలుబొమ్మా!



జూన్ 2005 'రచన' మాసపత్రిక అందినది. ఆనందాలందించింది. వేణుగోపాలరావుగారి 'హౌస్‌సర్జన్' ముగింపు అని చదవగానే 'అయ్యో అప్పుడే అయిపోయిందా' అన్పించింది. మరో మంచి నవల అందించండి, వీలయితే. కథలన్నీ బావున్నాయి. 'చిట్కాలు చిట్కాలు' వ్యంగ్య రచన మరీ మరీ బాగుంది. శాస్త్రిగారికి అభినంద నలు.

పజిల్ విషయంలో శ్రద్ధ వహించండి. కాస్త మెదడుకు మేత పెట్టేదిగా ఉండేలా చూడండి. ఈజీగా ఉండేలా చూడకండి. "మూడు ప్రశ్నలకు ఒకే సమాధానం' ఈసారి తికమకగా ఉంది. ఈలా ఇంకో మారు ఉండేలా చూడకండి. అన్ని భాషలు వచ్చిన వాళ్ళకయితే బాగుంటుంది. ఆంధ్రలో ఉండేవారికి కాస్త ఇబ్బందే. ఇక ముందు ఇలా చేయకండి.

**- కరణం శివానందరావు** (కర్నూలు)

# రాచకొండ రచనా పురస్కారం

రాచకొండ విశ్వనాథశాస్త్రిగారి రచనా మార్గంలో కథా రచన చేసే రచయితలకి ఆయన పేరు మీద పురస్కారాలివ్వాలన్న ఆలోచన 'రచన' మాసపత్రికకి కలిగింది.

ఒక సంవత్సరంలో వచ్చిన అతి మంచి కథలతో సంకలనాలు తెచ్చేవారు, పోటీకి వచ్చిన వాటిలో అత్యుత్తమ కథలకు బహుమానాలిచ్చేవారు. తరచు విమర్శకు లకు గురి అవుతూ ఉన్నారు. ఎందుకంటే 'మంచి', 'ఉత్తమ' అనేవి, వాటిని నిర్ణ యించేవారి అభిరుచిని బట్టి ఉంటాయి. తమ అభిరుచే అన్నింట ఉత్తమమైనదన్న అభిప్రాయం నిర్ణేతలకి ఉండటం, దానితో ఏకీభవించనివారు ఆ నిర్ణయాలని విమర్శిం చటం జరుగుతోంది.

అందుకే రాచకొండ రచనా మార్గం, మా దృష్టిలో ఏమిటన్నది వివరించాలని అనుకొంటున్నాం. మా దృష్టితో ఏకీభవిం చనివారు కూడా, మా దృష్టితో చూసిన పుడు మా నిర్ణయాలతో ఏకీభవిస్తారని నమ్మి ఈ వివరాలిస్తున్నాం.

ఆయన రచనా మార్గం అంటే ఆయన్ని అనుకరిస్తూ వ్రాయటం కాదన్న అభిప్రా యం మాకుంది. ఆయన రచనల కుండిన లక్షణాలలో ముఖ్యమైన వాటిని తమ రచనలలో ప్రతిబింబించే వారికీ పురస్కారా లివ్వాలని అనుకొన్నాం. మాకు కనిపించిన లక్షణాలు ఏవంటే,

1. దోపిడికి, పీడనకి, హింసకి గురైన జనుల పట్ల సానుభూతి. 2. దోపిడి, పీడన, హింసల పట్ల అవగాహన. 3. దోపిడి, పీడన, హింస సాగించేవారి పట్ల కోపం. 4.చదివించే 'ధోరణి'. 5. మెరుపుల్లా మెరిసే చమత్కారం 6. కథనంలో గడుస్తవాలు.

ఇందులో మొదటి మూడు ముఖ్య లక్ష ణాలు అని భావించాం. ధోరణి లేక పోయినా చదివించే గుణం కూడా కథకి ముఖ్యమని నమ్ముతున్నాం. మిగిలిన రెండూ అప్రధానం అనుకొన్నాం.

అయితే దోపిడి, పీడన, హింస అనే వాటికి నాలుగు రకాల స్వభావాలున్నా యన్నది మా ఎరుక. అవి, –

1. వర్గ స్వభావం, 2. కుల స్వభావం, 3. లింగ స్వభావం, 4. కుటుంబ స్వభావం.

ఇవన్నీ జీవితంలో కలగలుపుగా ఉంటాయి. ఒక ఆమెని ఆమె భర్త కుటుం బం హింసించవచ్చు. పీడించవచ్చు. ఆమె శ్రమని, శక్తిని దోచుకోవచ్చు. కుటుంబం లోని బలవంతుడు బలహీనుడిని బానిస కావించవచ్చు. బలవంతుడు బలహీనుడిని బానిస కావించవచ్చు. ఒక నాయురాలు, రెడ్డెమ్మ లేక చౌదరాణి, దళిత పురుష పాలేర్లను పీడించవచ్చు.

అధికారులు (పోలీసులే కానక్కర్లేదు) కింద వారిని పీడించవచ్చు. అధికారి మగ వాడైతే కింది ఉద్యోగిని లైంగిక వేధింపులకు గురిచేయవచ్చు. మధ్య వయస్కుడు అయిన పారిశ్రామికవేత్త గిరిజన బాలికపై కొనసా గించే దౌర్జన్యంలో నాలుగు స్వభావాల ప్రభావం ఉండవచ్చు.

అందుచేత ఇన్ని రకాల దోపిడీ, హింస పీడనలలో వేటి గురించైనా సమర్థ వంతంగా రచనలు చేస్తూ వచ్చినవారు, చేసినవారు ఈ పురస్కారానికి అర్హులని మేము అనుకొంటాం. అయితే వారు ఏ మంచికో హాని చేసిన లేక ఏ చెడుకో చేయూత నిచ్చిన రచనలు చేసినవారై ఉండ టం వారి అర్హతని తగ్గిస్తుందని నమ్ముతు న్నాం.

ఇచ్చే మొత్తం ఘనంగా ఉండాలని కాక, సాహితీ ప్రపంచం దాన్ని ఎంతో విలువైన దిగా భావించాలన్నదే మా తాపత్రయం. పురస్కారాలకి కూడా కొన్ని ఆర్థిక సూత్రాలు వర్తిస్తాయి. ఎక్కువ మొత్తాన్ని ఇవ్వటం కంటే ఎక్కువ కాలం ఇవ్వగలగటం ముఖ్య మని తలచి, వచ్చిన విరాళాల్లో కొంత స్థిర నిధిలో వేసి, మిగిలినది పురస్కారాలకి, ఆ సభల నిర్వహణకి వెచ్చించాలని నిర్ణయించు కొన్నాం. ఆ కారణంగా పురస్కారాన్ని రు. 6,000/–రూపాయలకి పరిమితం చేసుకొన్నాం. ఇప్పటికి రమారమి 55,000 రూపాయల ఖర్చుతో 8 మంది రచయితలకి పురస్కారాలందించాం.

ఈ పురస్కారానికి నిధులు రాచకొండ వారి అభిమానుల నుంచి, సాహితీ ప్రియుల నుంచి, పురస్కార గ్రహీతల అభిమానుల నుంచి సేకరిస్తున్నాం. 10,000 రూపాయ లకు లోబడి 50 రూపాయలు పైబడి ఎంతిచ్చినా మాకు సంతోషమే! ఈ విరాళా లని ద్వారకానగరం (విశాఖపట్నం)లోని కెనరా బ్యాంక్ ఖాతా సంఖ్య 2183కి జమ చేస్తున్నాం. ఇప్పటికి 51,000 రూ.లు స్థిరనిధిలోను, 7,000రూ. చల నిధిలోను ఉన్నాయి.

'చీకటోళ్ళు' నవల ప్రచురణ అవుతున్న రోజుల్లో కొంతమంది పాఠకులు, "రావి శాస్త్రిగారు మరోసారి, మారుపేరుతో రచన చేస్తున్నట్టు పోల్చుకున్నాం" అని ఢంకా బజాయించారు. అయితే ఆ రచన చేసినది దుంప హరనాథరెడ్డి అనే 'అర్నాద్'.

అర్నాద్‌కి ఫిబ్రవరి 2006లో రెండో ఆదివారంనాడు తొమ్మిదో పురస్కారం ఇస్తాం.

పురస్కార ప్రదానం విశాఖపట్నంలో రాచకొండ వారి జన్మదినాన చేయాలా లేక శ్రీకాకుళంలో కథానిలయం వార్షికోత్సవం లో చేయాలా? అన్న విషయంపై ప్రయో గాలు చేసి, కథానిలయం వార్షికోత్సవమే చాలా మందికి ఆమోదయోగ్యమని కనుక్కు న్నాం.

అర్నాద్ అభిమానులు, శాస్త్రిగారి అభి మానులు, సాహిత్యాభిమానులు ఎవరైనా విరాళాలను, ఈ కింది వారిలో ఎవరికైనా అందచేయవచ్చు.

**1. కాళీపట్నం రామారావు**
(అధ్యక్షుడు), కథానిలయం, శ్రీకాకుళం.

**2. శాయి** (కార్యదర్శి),
'రచన' మాసపత్రిక సంపాదకుడు,
విద్యానగర్, హైదరాబాద్–44.

**3. కవనశర్మ** (కోశాధికారి),
502, 4th Main, 5th Cross, Tata Nagar,
Bangalore-92.

**4. విశ్వనాథ నాగేశ్వరరావు**
(సభ్యుడు), VTC, Sector-1,
MVP Colony, Visakhapatnam-17.

# ఘోర

వి.రామలక్ష్మి

ఇంటి చుట్టూరా జనం. వరండా నిండా జనం.

వాళ్ళందరినీ తోసుకుని లోపలికి ప్రవేశించింది. 'చిత్రం! తను వాళ్ళందరినీ తోసేస్తున్నా ఒక్కళ్ళూ కదల్లేదు. మెదల్లేదు. అసలు అలా జొరావరీగా వెళుతున్న తనకేసి ఎవరూ చూడనూ లేదు, పట్టించుకోనూ లేదు. చిత్రంగా ఉందే!' తనకేసి చూసుకుంది. కెవ్వుమంది. 'తనకి శరీరం లేదు. ఏమైంది తన శరీరం?' గబగబ తన గదిలోకి వెళ్ళింది. ఆశ్చర్యపోయింది అక్కడి దృశ్యం చూసి.

గదిలో మధ్యగా చాపవేసి చాప మీద తన శరీరం పడుకోబెట్టబడి ఉంది. ముక్కుల్లో, చెవుల్లో దూది వుంది. రెండు కాళ్ళ బొటన వేళ్ళూ కట్టేసి వున్నాయి. శరీరం అంతా దుప్పటితో చుట్టేసి ఉంది. తల దగ్గర ప్రమిదలో దీపం వెలుగుతోంది. అమ్మ, నాన్న గుండెలు పగిలేలా ఏడుస్తున్నారు. పక్కింటి ఆంటీ తమ్ముణ్ణి దగ్గరికి తీసుకుని సముదాయిస్తోంది. చుట్టు పక్కల నించి వచ్చిన జనం అంతా కళ్ళు తడుచుకుంటున్నారు. మెల్లిగా మాట్లాడుకుంటున్నారు. కొత్తగా వస్తున్న వాళ్ళు ఒక్కక్కళ్ళూ వచ్చి అమ్మకీ, నాన్నకీ సానుభూతి వాక్యాలు చెబుతున్నారు.

"ఎంట్రన్స్‌లో మంచి ర్యాంక్ రాలేదని నిద్ర మాత్రలు మింగేసిందట."

ఎవరో, ఎవరికో మెల్లిగా చెబుతున్నారు.

'అవును కదా! తను చచ్చిపోయింది. అందుకే తనకి శరీరం లేదు. తన శరీరం లోంచి ఆత్మ బయటికి వచ్చేసిందన్నమాట. అంటే తను ఆత్మ అన్నమాట' – అలా అర్థం అవగానే రేవతికి ఒక్కసారిగా కంగారు పుట్టుకొచ్చింది. చుట్టూ మరోసారి గాభరాగా చూసింది. అక్కడి వాతావరణం చూస్తుంటే ఏడుపు ముంచుకొచ్చేస్తోంది.

"అమ్మా రేవతీ! ఎంత పనిచేసేవే! అన్ని డబ్బులు తగలెట్టాం! ట్యూషన్ పెట్టించాం! కోచింగ్‌లు ఇప్పించాం! అయినా అంత చెత్త ర్యాంకు వచ్చిందని బాధ కొద్దీ దెబ్బలాడేవే కాని నువ్వింత పని చేస్తావనుకోలేదమ్మా!"

తల్లి గుండెలు బాదుకుంటూ, నుదురు కొట్టుకుంటూ చాపమీద పడుకోబెట్టిన తన శరీరం మీద వాలిపోతూ, ప్రేమగా తన శరీరాన్ని తడువుతూ, హృదయ విదారకంగా ఏడుస్తోంది. ఎవరో వచ్చి ఆవిడ్ని పక్కకి లాగారు. గుండెలకి ఆవిడ తలని హత్తుకుని ఓదారుస్తున్నారు. ఆవిడ తన అమ్మమ్మే! అమ్మని ఓదారుస్తోందే కాని ఆవిడకీ కళ్ళమ్మట నీళ్ళు జలజలా కారిపోతూనే ఉన్నాయి. నాన్న సరేసరి– జుట్టు పీక్కుంటున్నాడు. చెంపలు వేసుకుంటున్నాడు.

"తల్లీ! ఒక్కసారి మాట్లాడమ్మా! నిన్నేం అనం తల్లీ! ఒక్కసారి చూడమ్మా!" అంటూ పిచ్చి పిచ్చిగా అంటున్నాడు.

అదిగో అక్కడ పిన్ని! మాటి మాటికీ కళ్ళు తుడుచుకుంటోంది. నా పక్కనుంచున్నదెవరు? మావయ్య! అంత గంభీరంగా ఉండే మావయ్య జేబులోంచి రుమాలు తీసి కళ్ళు తుడుచుకుంటున్నాడు. ఈ పక్కనున్నదెవరు? పెద్దనాన్నగారు, బాబయ్య. ఆ వారకి బంధువుల పిల్లలందరూ కూర్చుని ఉన్నారు. అందరం సరదాగా కబుర్లు చెప్పుకుంటూ 'అంత్యాక్షరి' ఆడుకునేవాళ్ళం ఏదైనా ఫంక్షన్లకి కలిసినప్పుడు. సరదాగా జోక్స్ వేసుకుని నవ్వుకుంటూ ఉండేవాళ్ళం! అలాంటిది ఇప్పుడు వాళ్ళంతా దిగాలుగా కూర్చుని ఉన్నారు. బంధువులు అందరూ కుటుంబాలతో వచ్చారన్నమాట! అందరి కళ్ళల్లోను కన్నీళ్ళు!

నా మీద ఎంత ప్రేమ అందరికీ! అమ్మ నాన్న తిట్టారని ఆవేశంలో నిద్రమాత్రలు మింగానే కాని వాళ్ళని నా మీద ఇంత ప్రేమ ఉందని తెలియలేదు. ప్రేముంటే ఎందుకలా తిట్టాలి! అందుకే వాళ్ళకి అలాగే కావాలి శాస్తి!

సడన్‌గా పెద్దగా ఏడుపులు వినిపించటంతో అటు చూసింది రేవతి ఆత్మ. ఢిల్లీలో ఉన్న అన్నయ్య వచ్చాడు. వాడు, వాడిని చూసి అమ్మా, నాన్న అంతా బావురుమంటున్నారు.

'ఛ! ఛ! తను అనవసరంగా చచ్చిపోయింది. ఇప్పుడు ఇంక ఏం చేయగలదు? వీళ్ళ దుఃఖాన్ని చూడలేను. ఇక్కణ్ణించి నా ఫ్రెండ్స్ దగ్గరకెళతాను. వాళ్ళేం చేస్తున్నారో, నా గురించి ఏం అనుకుంటున్నారో చూస్తాను' అనుకుంటూ వెనుతిరిగింది రేవతి ఆత్మ.

మొత్తం తన కాలేజీ స్టూడెంట్స్, లెక్చరర్స్ అందరూ వస్తూ కనిపించారు. అందరి ముఖాల్లోనూ విషాదం. తన బెస్ట్ ఫ్రెండ్ అనితని చూసి అమ్మకి విపరీతమైన దుఃఖం వచ్చేసింది.

"అనితా! నీకైనా చెప్పలేదా, తల్లీ – రేవతి ఇలా చేస్తానని! నా కడుపులో చిచ్చు పెట్టి పోయిందమ్మా!" అంటూ అనిత చేతులు పట్టుకుని ఏడుస్తున్న అమ్మతో – "ఇద్దరం అన్నీ చెప్పుకునే వాళ్ళం ఆంటీ – ఈ విషయాన్ని నాతో మాటమాత్రంగా

*(మిగతా భాగం పత్రికలో చదండి)*

# పునః పునః పఠనీయం గీతగోవిందం




– జి. రామకృష్ణశాస్త్రి

"....ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అని వాగ్దానమిచ్చిన భగవానుడు సంభవించిన శుభదినం కృష్ణాష్టమి. ఆ పవిత్ర సంఘటనని మనసా స్మరించుకుందికి ఎన్నో మార్గాలున్నాయి. నా కిష్టమైన మార్గం గీతగోవిందం లాటి కావ్యాల పఠన. అయితే "గీతగోవిందం చదవడమేమిటండీ వినాలి గాని" అన్న కొందరు రసజ్ఞుల మాటల్లో నిజం లేక పోలేదు. "గీయత ఇతి గీతం" అని కదా అమరకారుల నిర్వచనం? నిజమే గాని బాలమురళి, రఘునాథ పాణిగ్రాహి వంటి మహా మహా గాయకుల గాత్రాల మాధుర్యాన్ని కూడా యినుమడింప జేసే సుకుమారమైన శబ్దాలంకారాల మధ్యా సంగీత ప్రవాహం నడుమా ఆ మహాకావ్యంలోని సాహిత్య సారస్యం సామాన్యులకి అందక పోయే తీవ్ర ప్రమాదముంది. కారణమేదైనా అన్ని చరణాలను పాడమన్న వొక ఆనవాయితీని చాలామంది గాయకులు పాటిస్తు వుంటారు. అంతేకాదు అష్టపదుల (అవే గీతాలు) మధ్య వుండే అమృత గుళికల్లాటి శ్లోకాలు పాట కచ్చేరీల్లోనూ టేపుల మీద వినబడవు. అప్పుడప్పుడూ వినబడినా వాటి భావ సౌందర్యం వినగానే అందరి హృదయాలకీ అందదు. ఇన్ని కారణాలచేతే గీతగోవిందాన్ని తిరిగి తిరిగి వినడమే కాదు పునః పునః పఠనీయగా చేయవలసిందని వినయపూర్వకమైన విజ్ఞప్తి.

ఈ మధుర కావ్యంలో కథేమిటంటే చెప్పుకోదగిందేమీ లేదు. రాధా మాధవుల విప్రలంభ విరహమూ, సంయోగ శృంగారమూను – అంతే. అందుండి ఉప్పతిల్లిన మధుర భావనలని ఆలవాలంగా తియ్యటి కావ్యాన్ని అల్లేరు మహాకవులు జయదేవులు. ఈ సందర్భంలో చిన్నదైనా ముఖ్యమైన సంగతి నొకదానిని మనవి చేసుకోవాలి. సంస్కృతమూ, సంస్కృత కావ్యాలూ అంటే పండితులకే కాని మనబోటి సామాన్యులకి కొరుకుపడని నారికేళ పాకమని యీ పిల్ల తరంలోనే కాదు మా చిన్నతనంలోనూ భయపడేవాళ్ళం. అనువాదాలు మంచివే కాని "అసలు ఎలా అవుతాయి? ఆ పట్టుదలతోనే ఏనాడో వావిళ్ళవారు తెలుగు టీకా తాత్పర్య సహితంగా ప్రచురించిన గీతగోవిందం కాపీ నొకదానిని సంపాదించుకున్నాను. మాట మాటనీ అర్థం చేసుకుంటూ, పాట పాటనీ మళ్ళీ మళ్లీ విన్నాను. కష్టమే అనుకోండి కాని మనసార తలుచుకుంటే సాధ్యంకానిదేముంది? అంతటితో నారికేళ కవిత్వానికే సంస్కృతం" అన్న అభిప్రాయానికి అంతిమ నమస్కారమయింది.

గీతగోవింద కవిత ఎంత సుకుమారమైందంటే జయదేవులే కదా అంటారు – ఓ మాధ్వికమా చక్కెరా క్షీరమా అమృతమా గీతగోవిందాన్ని రుచి చూసిన తరువాత మీ ముఖాలనెవరు చూస్తారు – అని!

ఈ కావ్యంలో ఆరముగ్గిన ద్రాక్ష గుత్తుల్లాటి శబ్దాలంకారాల గురించి వొక్క అష్టపదిని విన్న వారికైనా మళ్ళీ చెప్పనవసరం లేదు. అందుచేత వాటి గురించి ప్రస్తావించను. కాకపోతే ఆ ఆలంకారాల పునాదిపై నిర్మించబడిన నవరసాలకి ఆలవాలమైన భావార్థాల సౌందర్యాన్ని పరిశీలించుదాం.

ఇందులో యిరవై నాలుగు అష్టపదులున్నాయి. (ఎనిమిది చరణాలుంటాయి కనక అష్టపది అన్న నామధేయం). ఆ ఆణిముత్యాలని సు–వర్ణ సూత్రప్రాయంగా హారాన్ని నిర్మిస్తాయి మధ్యేమధ్యే వచ్చే శ్లోకాలు. అలాటి వైజయంతిమాల నుండి ఉదాహరణల్ని ఎంచుకోవడం సులభం కాదు. అందుచేత కారణమేదైనా నాకు మరీ యిష్టమైన వాటినే సమర్పించుకుంటాను; అవధరించండి.

పదకొండో అష్టపది "ధీర సమీరే...." అంటే నీకెందుకంత యిష్టం అన్న ప్రశ్న నూజివీడు రసాల గురించి అడిగినట్టే వుంటుంది. "రుచి చూస్తే మీకే తెలుస్తుంది" అని చెప్పడం తప్ప మరో తృప్తికరమైన సమాధానం లేదు. అయినా ప్రయత్నిస్తాను.

కృష్ణ సంగమం కొరకు విరహతప్త అయిన రాధమ్మకి శ్రీచందనం లాటి చల్లని కబురు తెస్తుంది ప్రియసఖి – ధీర సమీరే యమునా తీరే..." – పిల్లగాలులు వీస్తున్న యమునాతీరంలో – పొదరింట కృష్ణుడు నీ కొరకు వేచియున్నాడమ్మా అని. ఎలాటి వాడాయన? ఎలాటి పరిస్థితుల్లో వున్నాడా రసికాగ్రేసరుడు? "గోపీ పీన పయోధర మర్దన చంచల కర యుగశాలీ...", "నామ సమేతం కృత సంకేతం వాద యతే మృదు వేణుం...", నీ శరీరాన్ని స్పృశించిన మలయమారుతం రేపిన ధూళిని సహితం సత్కరిస్తున్న వాడు, "ముఖర మధీరం త్యజ మంజీరం రిపుమివ కేళిషు లోలం చల సఖి.... (=రతికేళిలో ధ్వనించే అందెలను శత్రువు వలె త్యజించు), "విగళిత వసనం పరిహృత రసనం ఘటయ జఘన మపిధానం కిసల శయనే పంకజ నయనే! నిధి మివ హర్ష నిదానం.... (=వస్త్రాలూ మొలనూలూ జారిపోగా ఆచ్ఛాదన లేని

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*